నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement

03.
19 జూన్ 2024
పేజీలు 8

### ప్రోయాక్టివ్ వ్యాక్సినాలజీ

అన్ని రకాల కరోనా వైరస్‌ల నుంచి రక్షణ కల్పించే ఆల్ ఇన్ వన్ వ్యాక్సిన్‌ను సైంటిస్టులు అభివృద్ధి చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాత యూనివర్సిటీలకు చెందిన సైంటిస్టుల బృందం ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. భవిష్యత్తులో పుట్టుకొచ్చే కొత్త కరోనా వైరస్‌లను సైతం ఈ టీకా ఎదుర్కోగలదని సైంటిస్టులు వెల్లడించారు. 'ప్రోయాక్టివ్ వ్యాక్సినాలజీ' అనే కొత్త విధానం ద్వారా ఈ టీకాను అభివృద్ధి చేశారు.

# ప్రణాళికతో చదువుదాం.. బ్యాంక్ జాబ్ సాధిద్దాం

## ఐబీపీఎస్ గ్రామీణ బ్యాంక్ ఉద్యోగాల ప్రిపరేషన్ ప్లాన్

**ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఐబీపీఎస్ విడుదల చేసింది. డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ కొలువులకు అర్హులు. దీనిలో 1) ఆఫీస్ అసిస్టెంట్స్, 2) ఆఫీసర్ స్కేల్-1 అని రెండు క్యాటగిరీల్లో ఉద్యోగాలు ఉన్నాయి. ఈ ఉద్యోగాలకు వేర్వేరుగా దరఖాస్తు చేసుకోవాలి. పరీక్షకు మాత్రం ఉమ్మడిగానే ప్రిపేర్ కావాలి. పరీక్షలకు సంబంధించి షెడ్యూల్‌ను నోటిఫికేషన్‌లో ఐబీపీఎస్ వెల్లడించింది. అంతేకాకుండా త్వరలో ఐబీపీఎస్ క్లర్క్, పీవో నోటిఫికేషన్ కూడా వెలువడనుంది. కాబట్టి అభ్యర్థులు షెడ్యూల్‌కు అనుగుణంగా సిద్ధం కావాలి. దీనికి సంబంధించిన ప్రిపరేషన్ ప్లాన్ అందిస్తున్నాం.**



### ప్రిపరేషన్

- రెండు పరీక్షలకు కామన్ సిలబస్, కామన్ అంశాలు పరిశీలించి ప్రణాళికను రూపొందించుకుని ఫాలో అయితే మంచి ఫలితం ఉంటుంది.

### విభాగాలవారీగా..

- ఐబీపీఎస్ ఆఫీసర్ స్కేల్-1, ఆఫీస్ అసిస్టెంట్ ప్రిలిమ్స్ పరీక్షలు ఒకే విధమైన స్వరూపం కలిగి ఉన్నాయి. ప్రిలిమ్స్‌లో 80 ప్రశ్నలకు 80 మార్కులు కేటాయించారు. సమయం 45 నిమిషాలు. మెయిన్స్‌లో కూడా 200 మార్కులకు కామన్ సిలబస్‌తో కూడిన ప్రశ్నపత్రం ఉంటుంది. ఆఫీస్ అసిస్టెంట్‌లో ప్రశ్నల స్థాయి ప్రాథమిక అంశాలు, బేసిక్ మోడల్స్‌పై ఉంటే ఆఫీసర్ స్కేల్-1లో హెచ్చుస్థాయి ప్రశ్నలను అడగవచ్చు.

### 1) రీజనింగ్

- ఈ విభాగం నుంచి ప్రిలిమ్స్‌లో 40, మెయిన్స్‌లో 40 ప్రశ్నలు వివిధ అంశాల నుంచి వస్తాయి. దీనిలో దిశలు/డైరెక్షన్స్, రక్తసంబంధాలు, అసమానతలు, కోడింగ్-డికోడింగ్, సిరీస్, సిలాజిసం, ర్యాంకింగ్ వంటి అంశాలతో పాటు సీటింగ్ అరెంజ్‌మెంట్స్, పజిల్స్‌లో సీటింగ్ అరెంజ్‌మెంట్స్, లాజికల్ రీజనింగ్, స్టేట్‌మెంట్స్, ఊహలు, స్టేట్‌మెంట్ అండ్ ఆర్గ్యుమెంట్స్, కోర్స్ ఆఫ్ యాక్షన్, స్టేట్‌మెంట్ అండ్ కంక్లూజన్ వంటి ముఖ్యమైన చాప్టర్లు కూడా సన్నద్ధం కావాలి.
- ఈ విభాగంపై పట్టు సాధించడానికి ముందుగా బేసిక్స్ నుంచి హెచ్చుస్థాయి వరకు ప్రిపేర్ కావాలి. రీజనింగ్‌లో చాలావరకు రిపీటెడ్ టాపిక్స్ నుంచి వస్తాయి. కాబట్టి ఆయా అంశాలపై ఫోకస్ చేస్తు మంచి మార్కులు పొందవచ్చు. దీనిలో ఉత్తీర్ణత సాధించాలంటే..

ఎ) సిలబస్, పరీక్ష స్వభావాన్ని పూర్తి అధ్యయనం చేయాలి.
బి) నాణ్యమైన స్టడీ మెటీరియల్ ఎంచుకొని ప్రిపేర్ కావాలి.
సి) రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేస్తే సమయం పాలనపై పట్టు పెరుగుతుంది.
డి) వేగం, కచ్చితత్వంపై దృష్టి పెట్టాలి.
ఇ) మాక్ టెస్టులు రాస్తే ప్రతి విభాగంపై పట్టు రావడమే కాకుండా టైం మేనేజ్‌మెంట్ కూడా అలవడుతుంది.

### 2) న్యూమరికల్ ఎబిలిటీస్

- ఈ విభాగంలో కూడా 40 ప్రశ్నలు ఉంటాయి. ఇది ప్రిలిమ్స్, మెయిన్స్‌లో కామన్ సబ్జెక్ట్. ఆఫీస్ అసిస్టెంట్స్ పరీక్షలో సంఖ్యా సామర్థ్యం అంశాలు, ఆఫీసర్ స్కేల్-1 కోసం క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అంశాలు ప్రాక్టీస్ చేయాలి. రెండింటిలోనూ కామన్‌గా ఉండే అర్థమెటిక్ చాప్టర్లను ఎంచుకొని బేసిక్స్ నుంచి స్టాండర్డ్ లెవల్ అంశాలు ప్రిపేర్ కావాలి.
- ఈ విభాగం నుంచి సంఖ్యా శ్రేణి (సిరీస్) సరళీకరణ/ ఉజ్జాయింపు, లాభం-నష్టం, శాతాలు, వడ్డీలు, వేగం, సమయం, దూరం, అసమానతలు, అంకగణితం వంటి అంశాలతో పాటు క్వాంట్స్ నుంచి చతుర్భుజ సమీకరణాలు, డేటా ఇంటర్‌ప్రిటేషన్ (సగటు, నిష్పత్తి, శాతం ఆధారంగా), డేటా వివరణ, ఇన్‌పుట్-అవుట్‌పుట్ అంశాలు ప్రాక్టీస్ చేయాలి. ఈ విభాగంలో ఉత్తీర్ణత సాధించడం కోసం..

ఎ) ప్రిలిమ్స్, మెయిన్స్‌లలో కామన్‌గా ఉండే విభాగం కాబట్టి ఇందులో వచ్చే అంశాలను సిలబస్ ఆధారంగా నోట్ చేసుకోవాలి. బేసిక్స్‌తో పాటు బలమైన అంశాలపై పట్టు సాధించడానికి ప్రయత్నించాలి.
బి) బ్యాంకింగ్ పరీక్షల్లో వచ్చే 8-10 అంశాలపై వంద శాతం పట్టు సాధిస్తే 30-35 ప్రశ్నలు సాల్వ్ చేయవచ్చు.
సి) స్కోరింగ్ అంశాలైన సిరీస్, సింప్లిఫికేషన్, అసమానత, డీఐ పై ఎక్కువగా ఆధారపడి సాధన చేయాలి.
డి) మ్యాథ్స్‌లో వేగాన్ని మెరుగుపరచడానికి వివిధ అంశాలపై స్పీడ్ మ్యాథ్స్, షార్ట్‌కట్ మెథడ్స్ బాగా ప్రాక్టీస్ చేయాలి.
ఇ) ఈ విభాగంలో సమయ నిర్వహణ కీలకం. కాబట్టి గణన వేగాన్ని పెంచడానికి ప్రతిరోజు ప్రాక్టీస్ చేయాలి.
ఎఫ్) గత ప్రశ్నపత్రాలను బాగా చదవాలి. మోడల్ పేపర్లు ఆన్‌లైన్‌లో ప్రాక్టీస్ చేయాలి.

### 3) ఇంగ్లిష్ లాంగ్వేజ్

- ఈ విభాగం మెయిన్స్‌లో మాత్రమే వచ్చే సెక్షన్. ఐబీపీఎస్ ఆఫీసర్ స్కేల్-1, ఆఫీస్ అసిస్టెంట్ పరీక్షల్లో 40 ప్రశ్నలు ఉంటాయి. రెండింటికి కామన్ సిలబస్ అయినా ఆఫీసర్ స్కేల్-1లో హెచ్చుస్థాయి ప్రశ్నలు వస్తాయి.
- ఇందులో ముఖ్యమైన అంశాలు.. రీడింగ్ కాంప్రహెన్షన్, ఇడియమ్స్/ పదబంధాలు, పర్యాయపదాలు, వ్యతిరేక పదాలు, స్పాటింగ్ ఎర్రర్స్, స్పెల్లింగ్ లోపం-దిద్దుబాటు, పద వినియోగం, క్లోజ్ టెస్ట్, వాక్య పునర్వ్యవస్థీకరణ, వన్ వర్డ్ ఇన్ఫరెన్స్ వంటి వాటిపై దృష్టి పెట్టాలి.
- ఈ విభాగాన్ని స్కోరింగ్ సెక్షన్‌గా పరిగణించాలి. చాలామంది ప్రతి పోటీ పరీక్షలో ఆంగ్ల విభాగాన్ని నిర్లక్ష్యం చేస్తారు. ఫలితంగా తక్కువ స్కోర్ వస్తుంది. కాబట్టి ఇంగ్లిష్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌పై ఒక్కసారి పట్టు సాధిస్తే అన్ని పోటీ పరీక్షల్లో మెరిట్ మార్కులు పొందడానికి ఉపయోగపడుతుంది. ఇందులో స్కోరింగ్ సాధించడానికి..

ఎ) రోజూ వార్తాపత్రిక పఠనం, అందులో ఆర్టికల్స్‌ను బాగా అవగాహన చేసుకోవాలి.
బి) ది హిందూ, ఎకానిమక్ టైమ్స్ వంటి ఇంగ్లిష్ దినపత్రికలను చదవడం వల్ల అటు కరెంట్ అఫైర్స్, ఆర్థిక అంశాలపై పట్టు సాధించడంతో పాటు ఇంగ్లిష్ పదాలు-అర్థాలు, ద్వంద్వార్థాలు, వ్యతిరేక పదాలు, వ్యాసం వంటివి కూడా ఉపయోగపడుతుంది.
సి) గత ప్రశ్నపత్రాలు, మోడల్ ప్రశ్నపత్రాలను బాగా ప్రాక్టీస్ చేయాలి.
4) ఇంగ్లిష్ విభాగాన్ని గ్రామర్, నాన్ గ్రామర్ పార్టులుగా విడదీసి చదవాలి.
ఇ) సొంత నోట్స్ తయారు చేసుకోవాలి.

### కంప్యూటర్

- ఈ విభాగం కూడా ఐబీపీఎస్, ఆర్ఆర్‌బీలో కేవలం ప్రధాన పరీక్షలో మాత్రమే ఉంటుంది. బ్యాంకింగ్ వ్యవస్థలో కంప్యూటర్స్/ సాంకేతికం ముఖ్యమైన ఉపయోగాలపై అవగాహన పెంచుకోవాలి.
- ఈ విభాగం నుంచి కంప్యూటర్స్ ప్రాథమిక (చరిత్ర, జనరేషన్స్) కవర్ చేస్తూ కంప్యూటర్స్ పరికరాలు హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, ఇన్‌పుట్స్-అవుట్‌పుట్స్ ఆపరేటింగ్ సిస్టమ్స్, లాంగ్వేజెస్, డీబీఎంఎస్, ఏఐ, ఐవోటీ వంటి నెట్‌వర్కింగ్‌లకు సంబంధించిన అంశాలు, ఇంటర్నెట్, సోషల్ మీడియా, ఎంఎస్ ఆఫీస్ కవర్ చేయాలి.

### జనరల్ అవేర్‌నెస్

- ఈ విభాగం నుంచి 40 ప్రశ్నలు మెయిన్స్‌లో వస్తాయి. బ్యాంకింగ్, ఆర్థిక రంగం స్థితిగతులు, కరెంట్ అఫైర్స్ ఈ మూడు సబ్జెక్టులు జనరల్ అవేర్‌నెస్‌లో ముఖ్య భాగాలు. బ్యాంకింగ్‌లో ఆర్‌బీఐ, వాణిజ్యరంగం, బ్యాంకులు- వాటి నిర్వహణ, బ్యాంకుల రోజువారీ కార్యకలాపాలు, ఖాతాలు, వడ్డీలు, మానిటరీ పాలసీ 'కీ' రేట్లు, బ్యాంక్ విలీనాలు మొండి బకాయిలు, ప్రభుత్వ పథకాలు- బ్యాంకుల ముఖ్యమైన పాత్రపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుండాలి.
- ఆర్థిక రంగంలో కేంద్ర బడ్జెట్-2024, 16వ ఆర్థిక సంఘం ఏర్పాటు, జీఎస్‌టీ ట్రిబ్యునల్ ఏర్పాటు, జీఎస్‌టీ రకాలు-వడ్డీ రేట్లు, ఆర్థిక స్థితిగతులు వంటివి చదవాలి.

### కరెంట్ అఫైర్స్


- దీనిలో ముఖ్యమైన వ్యక్తులు, కేంద్ర, రాష్ట్ర సాధారణ ఎన్నికలు-2024, క్రీడలు, అవార్డులు, పుస్తకాలు-రచయితలు, ముఖ్యమైన రోజులు, ప్రధానులు, రాష్ట్రపతులు, అంతర్జాతీయ అంశాలు జీ7, జీ20, జీ4, నాటో, క్వాడ్, ఆసియాన్ తదితర సంస్థల సదస్సులు, భారతదేశంతో ద్వైపాక్షిక సంబంధాలు, రక్షణ రంగం, సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణలు వంటివి చదవాలి. ఇందులో స్కోరింగ్ సాధించడానికి..

ఎ) సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి.
బి) రోజూ ఇంగ్లిష్ న్యూస్‌పేపర్లు చదివి, ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకోవాలి.
సి) అలాగే నమస్తే తెలంగాణ నిపుణ కూడా చదివితే మంచిది.

### చదవాల్సిన బుక్స్

1) క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్- ఆర్ఎస్ అగర్వాల్
2) ఫాస్ట్ ట్రాక్ ఆబ్జెక్టివ్ అర్థమెటిక్- రాజేష్ వర్మ (అరిహంత్ పబ్లికేషన్)
3) రీజనింగ్ (వెర్బల్-నాన్‌వెర్బల్)- ఆర్ఎస్ అగర్వాల్
4) అనలిటికల్ రీజనింగ్- ఎంకే పాండే
5) ఆబ్జెక్టివ్ ఇంగ్లిష్ (ఐదో ఎడిషన్)- టీఎంహెచ్ పబ్లికేషన్స్
6) గైడ్ టు బ్యాంకింగ్ అవేర్‌నెస్- ఆర్ గుప్తా
7) కంప్యూటర్స్- అరిహంత్ పబ్లికేషన్స్
8) కరెంట్ అఫైర్స్- ఏదేని మాస సంచిక

**ఎస్. మధుకిరణ్**
డైరెక్టర్, ఫోకస్ అకాడమీ
హైదరాబాద్



### నోటిఫికేషన్ వివరాలు

- మొత్తం ఖాళీలు: 9995
- తెలంగాణ- 700, ఏపీ-450 ఖాళీలు ఉన్నాయి.

**పోస్టుల వారీగా ఖాళీలు**

- ఆఫీస్ అసిస్టెంట్ (మల్టీపర్పస్)- 5585
- స్కేల్-1 ఆఫీసర్- 3499
- స్కేల్-2 ఆఫీసర్ (అగ్రికల్చర్ ఆఫీసర్)-70
- స్కేల్-2 ఆఫీసర్ (లా)-30
- స్కేల్-2 ఆఫీసర్ (సీఏ)-60
- స్కేల్-2 ఆఫీసర్ (ఐటీ)-94
- స్కేల్-2 ఆఫీసర్ (జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్)-496
- స్కేల్-2 ఆఫీసర్ (మార్కెటింగ్ ఆఫీసర్)-11
- స్కేల్-2 ఆఫీసర్ (ట్రెజరీ మేనేజర్)-21
- స్కేల్-3 ఆఫీసర్- 129

**అర్హతలు:** ఆఫీస్ అసిస్టెంట్ పోస్టుకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత, స్థానిక భాషలో ప్రావీణ్యం ఉండాలి. కంప్యూటర్ వర్కింగ్ నాలెడ్జ్ ఉండటం అభిలషణీయం. ఆఫీసర్ పోస్టులకు సంబంధింత విభాగంలో డిగ్రీ లేదా ఎంబీఏ, సీఏ, లా డిగ్రీ లేదా బీఈ/బీటెక్ తదితర అర్హతలు కలిగి ఉండాలి. కొన్ని పోస్టులకు పని అనుభవం ఉండాలి.

**ఎంపిక:** పోస్టులను బట్టి ప్రిలిమ్స్, మెయిన్స్,ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, వైద్యపరీక్షల ద్వారా

**నోట్:** పరీక్ష ఇంగ్లిష్/హిందీ లేదా తెలుగు/ఉర్దూలో కూడా రాసుకోవచ్చు.

### ముఖ్యతేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 27
- **ప్రిలిమ్స్ పరీక్ష తేదీ:** ఆగస్టులో
- **మెయిన్స్ పరీక్ష:** సెప్టెంబర్‌లో
- **ఇంటర్వ్యూలు:** నవంబర్‌లో
- **వెబ్‌సైట్:** https://ibps.in